# Andhra Jyothi

## డిప్యూటీ ఈవో పోస్టులు రద్దు

- **వారికే డీఈవో బాధ్యతలు**

హైదరాబాద్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డిప్యూటీ ఈవో) పోస్టులు రద్దు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. కొత్త జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో ఈ ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో మంజూరైన డిప్యూటీ ఈవో పోస్టులు 56 కాగా, వాటిలో 45 ఖాళీలున్నాయి. ఇదే సమయంలో పునర్వ్యవస్థీకరణతో కొత్తగా మరో 17మంది డీఈవోల అవసరం ఉంది. దీంతో ప్రస్తుతం పని చేస్తున్న 11 మంది డిప్యూటీ ఈవోలకు డీఈవో పదోన్నతి కల్పించి.. కొత్త జిల్లాలలో సర్దుబాటు చేయాలని విద్యాశాఖ భావిస్తోంది. అయినా మరో ఆరుగురి అవసరం ఉంటుంది. ఆ పోస్టులలో డైట్ లెక్చరర్లను ఇంచార్జులుగా నియమించాలని విద్యా శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. అయితే విద్యాశాఖ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు, ప్రభుత్వ వర్గాలలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీనివల్ల పాఠశాలల పర్యవేక్షణ కష్టమని ఆ సంఘాలు తేల్చి చెబుతున్నాయి. అయితే విద్యాశాఖ మాత్రం తమ నిర్ణయం సరైనదేనంటోంది.